వాయిస్ టుడే
జనగాత్రం - మనపత్రం
హైదరాబాద్
శనివారం, 8 ఫిబ్రవరి, 2025

## నేషనల్ స్పేస్ సొసైటీ ప్రాజెక్టు (నాస)లో విజయం సాధించిన బోడుప్పల్ నారాయణ విద్యార్థులు



**సికింద్రాబాద్/మేడిపల్లి, ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి):** బోడుప్పల్ నారాయణ పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరం లో జీవశాస్త్రానికి సంబంధించిన ప్రాజెక్టులో తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ (నాస)వారు నిర్వహిస్తున్న ప్రాజెక్టు లో పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన ప్రాజెక్టుని ఎన్ ఎస్ ఎస్ నిర్వహణ వర్గం ఎంపిక చేశారు. ఎన్ ఎస్ ఎస్ వారు నిర్వహిస్తున్న ప్రాజెక్టులో విజేతలుగా నారాయణ పాఠశాల విద్యార్థులు నిలవడం ఎంతో గర్వకారణం అని పాఠశాల. జి.యం.గోపాల్ రెడ్డి,ఎజీయం బాలపర మేశ్వర్ రావ్, ఆర్ఎన్డి మనోహర్, హైస్కూల్ కొఆర్డినేటర్ మహ్మద్ ఆజాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అకాడమిక్ డీన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఈ ప్రాజెక్టులో విజేతలుగా నిలిచిన వారిని ప్రశంసించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడంలో సహకరించిన ఉపాధ్యాయ బృందంని, ప్రాజెక్టులో పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా నారా యణ పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ ప్రాజెక్లో ఎ.వెంకట సిద్దార్ధ (టీమ్ లీడ్) నేహారెడ్డి, ధనుష్, హిమశ్రీ, ప్రణిత, దీక్షిత, ప్రణతి, హర్షిక,జీవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 9న ఉద్యమకారుల శిక్షణ శిబిరం.

### పోస్టర్ను ఆవిష్కరించిన తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రఫూల్ రామ్ రెడ్డి.



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి):** తెలంగాణ మహిళా ఉద్యమకారుల శిక్షణ శిబిరం ఈ నెల 9న ఉప్పల్ పిర్జాది గూడ లోని సత్యనారాయణపురం కాలనీలో జరుగనుందని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి తెలిపారు. శుక్రవారం చిక్కడపల్లి లోని జేఏసీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ అత్యవసర సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా మహిళా ఉద్యమకారుల శిక్షణ శిబిరం పోస్టర్ను సుల్తాన్ యాదగిరి, ప్రఫూల్ రామ్ రెడ్డి హాజరై ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరంలో గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ దుర్మార్గ పాలనను ఎండగడతామన్నారు. ఉద్యమకారుల పాత్ర, రాజకీయ, ఆర్థిక, రాజ్యాంగ రక్షణ, ఉద్యమకారుల హక్కుల గురించి ఈ శిక్షణ శిబిరంలో చర్చిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి వందలాదిమంది మహిళ ఉద్యమకారులు ఉత్సాహంగా పాల్గొనేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చంద్రన్న ప్రసాద్, పెద్ద యాదగిరి, డోలక్ యాదగిరి, గంగిరాజు, కొమ్ము శంకర్, సురేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్చిరైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి



**తొర్రూరు, ఫిబ్రవరి 7 వాయిస్ టుడే:** ఆరుగాలం కష్టపడుతున్న రైతు తమ పంటను మార్కెట్ తీసుకోపోతే సరైన రేటు లభించడం లేదని అఖిలభారత ఐక్య రైతు సంఘం (కేఐయుకెఎస్) తొర్రూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి జక్కుల యాకయ్య అన్నారు. సంఘం డివిజన్ కమిటీ సమావేశం శుక్రవారం తొర్రూరులోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగింది. డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల రాములు అధ్యక్షత వహించగా యాకయ్య మాట్లాడుతూ లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టిన మిర్చి రైతులు నేడు కనీసం మద్దతు ధర లభించక దిక్కు దోచని స్థితిలో ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఇదే నెలలో మిర్చికి క్వింటాల్ 21 వీలుఉండగా నేడు 12వేలు కూడా పలకటం లేదని అన్నారు. వ్యాపారస్తులు రేట్లు తగ్గించి రైతులను వారి శ్రమను దోచుకుంటుంటే సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వం దొంగ నిద్ర నటిస్తుందని అన్నారు. విత్తనం నుండి మొదలుపెడితే పంటలు వచ్చేవరకు రాత్రి పగలు తేడా లేకుండా రైతు వారి కుటుంబం శ్రమచేసి పంటలను ఉత్పత్తి చేస్తే పెట్టిన పెట్టుబడి రాకపోవడం సరికాదని అన్నారు. అనేక నకిలీ విత్తన, పురుగుమందుల కంపెనీలు రైతులను దివాళా తీయిస్తుంటే ప్రభుత్వ శాఖలు పట్టించుకోవటం లేదని అన్నారు. రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని హామీ ఇచ్చిన మోడీ రైతులకు అన్యాయం జరుగుతుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ప్రతి గింజ వరకు కొంటూ బోనస్ యిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతుల గురించి ఎందుకు పట్టించుకోవటం లేదని అన్నారు. వ్యాపారస్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించే వ్యవసాయ,మార్కెట్ శాఖలు పంట తెచ్చిన రైతుకు మార్కెట్లో సౌకర్యాలు ఎందుకు కల్పించడం లేదని వారన్నారు. మిర్చి రైతుకు సరైన మద్దతు ధర లభించకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోని యుద్ధ ప్రాతిపదికలో మిర్చి రైతులకు తగు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు గద్దల వెంకటయ్య,గజ్జి యాకయ్య, దొడ్డ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి కార్యదర్శి పేరును ఎక్స్యూటివ్ ఆఫీసర్స్‌గా మార్చండి



### పండుగ దినాలలో సెలవులు ఇవ్వాలి

### తెలంగాణ పంచాయితీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు సందిల బలరాం

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి):** పంచాయతి కార్యదర్శి పేరు ను ఎక్స్యూటివ్ ఆఫీసర్స్ గా మార్చాలని, పెండింగ్లో ఉన్న పంచాయతీ కార్యదర్శుల బిల్లులను వెంటనే చెల్లించాలని, పంచాయతీ కార్యదర్శుల కు పండుగ రోజులలోనైనా కుటుంబంతో గడపడానికి సెలవు రోజు ఇవ్వాలని తెలంగాణ పంచాయితీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు సందిల బలరాం డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య కళావిజ్ఞానంలో రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సమస్త పరిష్కార సాధనకై రాష్ట్ర స్థాయి సదస్సు ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పంచాయితీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు సందిల బలరాం మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో అన్ని రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో పాలు పంచుకుంటూ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు మవుతున్న పంచాయతీ కార్యదర్శుల పేరును ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా మార్చాలన్నారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన క్షేత్రస్థాయిలో అట్టి పథకాలను సమర్ధవంతంగా ప్రజలలోకి తీసుకువెళ్ళడానికి నిరంతరం పనిచేస్తున్న పంచాయతి కార్యదర్శులకు తగిన గుర్తింపు నిచ్చి తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల విధినిర్వహణ కాలాన్ని సర్వీసుగా పరిగణించి, రాష్ట్రవ్యాప్తంగా గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శిగా ఒకే తేదిని నిర్ధారణ చేసి, ప్రొబేషన్ డిక్లేర్ చేయాలన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఒపిఎస్ లను జెపిఎస్ లుగా పరిగణించి, ఓపిఎస్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలన్నారు. రాష్ట్రంలో గల 12769 గ్రామ పంచాయతీలను జనాభా ప్రాతిపదికన గ్రేడులుగా విభజిస్తూ ప్రతి జిల్లా వారీగా ఖచ్చితమైన క్యాడర్ హోదా నిర్ధారణ చేస్తూ పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమములో కార్యదర్శి పి.వెంకటరమణఅసోసియేట్ అధ్యక్షులుశ్రవణ్,రంజిత్,సదానందం, రఫీ,నిరంజన్ అసోసియేట్.అధ్యక్షులుపంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే... రౌడీ, గుండాల మాదిరిగా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకునేది లేదు

### ఆదం సంతోష్ కుమార్



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి):** ఎమ్మెల్యే అనే వారు ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకోవాలని, అలా కాకుండా రౌడీలా, గుండాల మాదిరిగా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదం సంతోష్ కుమార్ సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ను హెచ్చరించారు. ఈ మేరకు తుకారంగేట్ లోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. పద్మారావు గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఉద్దేశించి మీడియాతో మాట్లాడుతూ చేతకాని దద్దమ్మలు, బొక్కలు విరగ్గొడతాం అంటూ మాట్లాడడం పట్ల ఆదం సంతోష్ కుమార్ మండిపడ్డారు. ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, కాంగ్రెస్ పార్టీ మీద విషం చిమ్మడం మానుకొని అభివృద్ధి వైపు దృష్టి సారించాలని సూచించారు. ఎమ్మెల్యే నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలకు తాము కచ్చితంగా వెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తుందని, తాము కూడా ప్రజలు లాగే కార్యక్రమాలకు వెళ్తున్నామని తెలిపారు. జీర్ణించుకోలేని పద్మారావు గౌడ్ ప్రోటోకాల్ మాటలు మాట్లాడడం సరికాదు అన్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తన కొడుకులతో చాలాసార్లు చెక్కులు పంపిణీ చేయించారని గుర్తు చేశారు. అప్పుడు రాని ప్రోటోకాల్ కాంగ్రెస్ నాయకులు వస్తే గుర్తుకొస్తుందా అని ప్రశ్నించారు. ఐదు డివిజన్లకు తన కొడుకులను ఇన్చార్జిగా నియమించే రాజకీయాలు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు విలువలతో కూడిన రాజకీయాలు తెలుసని, దేనికైనా సరే ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఆదం ఫ్యామిలీ ఎప్పుడు అండగా ఉంటుందని, వారిపై చిన్న గీతపడ్డ సహించేది లేదన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఒక డివిజన్ కార్పొరేటర్ కాంగ్రెస్ లోకి చేరారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పొత్తుతో 2004లో మొదటిసారి ఎమ్మెల్యే అయిన విషయం పద్మారావు గౌడ్ గుర్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీపై విషం చిమ్మడం మానుకొని నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సందీప్ రాజ్, జలందర్ రెడ్డి, షకీల్ ఖాన్, వహీద్ ఖాన్, శిల్పా చారి, గంట రాజు సాగర్, అనంత కృష్ణ, కిషోర్ యాదవ్, గణేష్ యాదవ్, అమీర్, భూపతి హరి, మంద సురేష్, శివ కుమార్, రవి శంకర్ పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో



**తొర్రూరు, ఫిబ్రవరి 7 వాయిస్ టుడే :** తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కేజీబీవీ పాఠశాలను శుక్రవారం అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆర్డిఓ గణేష్, తహసీల్దార్ శ్రీనివాస్. మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్‌లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు. ప్రిన్సిపల్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందించుటకు కృషి చేస్తుందని కావున ఉపాధ్యాయులు పిల్లల పట్ల శ్రద్ధ వహిం చాలన్నారు. అనంతరం కేజీబీవీ పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ డైనింగ్ హాల్ నీట్ గా ఉండడం చూసి ఉపాధ్యాయులను అభినందించారు. ఆహార నియమాలు పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించి పిల్లలకిస్తున్న ఆహారా న్ని క్షుణ్ణంగా పరిశీలించారు. భోజన రుచికరంగా ఉంటుందా అని పిల్లల్ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్టాక్ ఎంత ఉంది పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. టాయిలెట్స్‌ని క్షుణ్ణంగా పరిశీలించారు. మున్సిపల్ వాహనం వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి , కేజీబీవీ ప్రిన్సిపల్ శైలజ,హెల్త్ అసిస్టెంట్ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు వైద్యులు నిబంధనలు పాటించాలి

### డి ఎం హెచ్ ఓ గుండాల మురళీధర్



**వాయిస్ టుడే తొర్రూరు ఫిబ్రవరి 7:** ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి గుండాల మురళీధర్ తెలిపారు. తాజాగా పట్టణంలోని బాలాజీ ఆసుపత్రిలో వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన తరుణంలో శుక్రవారం ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి తనిఖీ చేశారు. ఆసుపత్రి నిర్వాహకులతో మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. చికిత్స సమయంలో ఏ ఏ ఔషధాలు, మందులు వినియోగించారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ.... ప్రైవేటు ఆసుపత్రులు నిబంధన మేరకే వైద్యం అందించాలని, అర్హతలకు మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు అనుమతి పత్రాలను పునరుద్ధరించుకోవాలని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం -2010 ప్రకారం ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇరుకు గదుల్లో ఆసుపత్రులు నిర్వహించవద్దన్నారు. తనిఖీలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ సారంగం మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ కే.వి.రాజు, వైద్యులు డాక్టర్ జ్వలిత మీరాజ్ పాల్గొన్నారు.

## సబిత కుమారుడి వాహనంపై 26 వేల పెండింగ్ చలానాలు

### ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి

### ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వప్రసాద్

**బంజారాహిల్స్, ఫిబ్రవరి 7:** బంజారాహిల్స్ కేబీఆర్ పార్కు వద్ద శుక్రవారం పశ్చిమ మండలం ట్రాఫిక్ పోలీసులు బ్లాక్ ఫిలిం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేశారు. ఇదే సమయంలో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి రెండవ కుమారుడు కౌశిక్‌రెడ్డి కారు వచ్చింది. వాహనం నెంబర్ ఆధారంగా పరిశీలించగా 28 పెండింగ్ చలానాల్లో భాగంగా 26 వేల రూపాయలు బకాయి ఉన్నట్టు తేలింది. వెంటనే బకాయి చెల్లించాలని పోలీసులు సూచించారు. అనంతరం కారుకు ఉన్న బ్లాక్ ఫిలింను తొలగించారు. అలాగే చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వాహనం రాగా.. దాన్ని పరిశీలించగా 9 చలానాల్లో భాగంగా 3145 రూపాయల బకాయి ఉన్నట్టు తేలింది. ఈ సందర్భంగా నగర ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వప్రసాద్ మాట్లాడుతూ..ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ ఉల్లంఘనల విషయంలో ఏ ఒక్కరిని వదిలేది లేదని స్పష్టం చేశారు.